## WORLD DIABETES DAY

## ORGANISED BY ZOOLOGY DEPARTMENT AND NSS UNIT ON 14-11-2022




NOT ME BUT YOU




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలేరు
జాతీయ సేవా పథకం NSS UNIT-I



# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధుమేహ అవగాహన సదస్సు

**ఆలేరు నవంబర్ 14 (నిజం న్యూస్):** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని జాతీయ సేవా పతకం మరియు జువాలజీ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్ర్యక్రమానికి ముఖ్య అతిథిగా శారాజిపేట మెడికల్ ఆఫీసర్ డా. నవీన్ కుమార్ హాజరై మధుమేహం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. టైపు 2 డయాబెటీస్ ఉన్న రోగుల్లో గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం వంటివి ఏర్పడతాయని, జీవన శైలిలో మార్పులు, యోగా, వ్యాయామం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా డయాబెటీస్ ను అరికట్టవచ్చుని తెలిపారు. జువాలజీ అధ్యాపకులు నందకుమార్ పవర్



పాయింట్ ద్వారా డయాబెటీస్ లక్షణాలు, వాటి నియంత్రణను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి.లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు బోధనా సిబ్బంది ముఖ్య అతిథి డా. నవీన్ కుమార్ ను శాలువా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హరిత అధ్యాపకులు రేవతి, డా. జయపాల్, రాజు, వెంకటేశం, కిషన్, మల్లేశం, విద్యాసాగర్, బాలరాజు, సరిత, నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజం
Need Reporters contact us:+919848581888-https://epaper.nijamnews

# జీవన శైలిలో మార్పుల ద్వారా మధుమేహాన్ని అరికట్టవచ్చు

## – డాక్టర్ నవీన్ కుమార్




**యాదాద్రి భువనగిరి, నవంబర్ 14, (తెలంగాణ కిరణం ప్రతినిధి)**:యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది.ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని జాతీయ సేవా పతకం(ఎన్ ఎస్ ఎస్ ),జువాలజీ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్ర్యక్రమానికి ముఖ్య అతిథిగా శారాజిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్.నవీన్ కుమార్ హాజరై మధుమేహం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. టైపు 2 డయాబెటీస్ ఉన్న రోగుల్లో గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం వంటివి ఏర్పడతాయని, జీవన శైలిలో మార్పులు చేసుకుని,యోగా, వ్యాయామం,వంటివి చేసి సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా కూడా డయాబెటీస్ ను అరికట్టవచ్చని తెలిపారు. జువాలజీ అధ్యాపకులు నందకుమార్ పవర్ పాయింట్ ద్వారా డయాబెటీస్ లక్షణాలు, నియంత్రణను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది ముఖ్య అతిథి గా కళాశాల లో జరిగె కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్. నవీన్ కుమార్ ను శాలువా కప్పి సన్మానించారు. ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హరిత అధ్యాపకులు రేవతి, డా. జయపాల్, రాజు, వెంకటేశం, కిషన్, మల్లేశం, విద్యాసాగర్, బాలరాజు, సరిత, నరేందర్, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.